# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శుక్రవారం 10, ఏప్రిల్ 2026


## ఈవిఎం గోదాం వద్ద పటిష్టమైన భద్రత చర్యలు

**✳ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హరిత**

ఆసిఫాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరిచిన గోదాం వద్ద పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరిచిన గోదాంను నెలవారి తనిఖీలో భాగంగా కలెక్టర్ సందర్శించారు. గేటుకు సీలుతో వేసిన తాళం, సిసి కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవిఎం గోదాం వద్ద సిసి కెమెరాల పర్యవేక్షణతో పాటు పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమములో ఎన్నికల విభాగం అధికారులు జమిల్ శ్యాంలాల్, ముసాఫిర్ హుస్సేన్ పాల్గొన్నారు. కలెక్టరేట్ భవన సముదాయ ఆవరణలోని ఉద్యాన వనాన్ని గురువారం కలెక్టర్ పరిశీలించారు. కలెక్టరేట్‌కు వివిధ పనులకు మిగతా 2లో..





## ఎండలు మండే..

# ఈతకొలను నిండే..!

- ✳ ఉష్ణోగ్రతల ఉక్కపోతలో నీళ్లలోనే ఉపశమనం..
- ✳ ఈతకొలన్లలో కిటకిటలాడుతున్న జనసందోహం

మంచిర్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకీ భగ్గుమంటూ పెరుగుతున్న నేపథ్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఈతకొలనులు ప్రజలతో కిటకిటలాడుతున్నాయి. ఉదయం వేళల నుంచే ప్రారంభమయ్యే ఈ రద్దీ సాయంత్రం వరకు కొనసాగుతూ, నగరంలో ఈతకొలనులు చల్లదనం కోసం ప్రధాన కేంద్రాలుగా మారాయి. ఎండల తీవ్రతను తట్టుకోలేక ప్రజలు నీటిలో ఉపశమనం కోసం ఈతకొలనుల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రత్యేకంగా యువత, చిన్నారులు, ఉద్యోగస్తులు, మహిళలు కూడా పెద్ద సంఖ్యలో ఈతకొలనులను ఆశ్రయిస్తున్నారు. రోజువారీ పనుల ఒత్తిడిని తగ్గించుకోవడం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడం లక్ష్యంగా స్విమ్మింగ్‌ను ఎంచుకుంటున్నారు. 2లో..








### సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులు

## వేగవంతం చేయాలి

**● మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

నస్పూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ. భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్‌లతో కలిసి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఎల్‌పిజి సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు, పైప్‌లైన్ మిగతా 2లో..






## భిక్షాటన చేసి సెక్యూరిటీ గార్డులు ఆందోళన

మందమర్రి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

సింగరేణి కాంట్రాక్టు సెక్యూరిటీ కార్మికుల పోరాటం నాలుగో రోజుకు చేరగా, ఆందోళన మరింత ఉధృతమైంది. పాల చెట్టు ఏరియాలో సెక్యూరిటీ గార్డులు భిక్షాటన చేపట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. కొత్త టెండర్ పిలిచి కార్మికులందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్‌సీకేఎస్‌సిఐటియు మిగతా 2లో..

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

- ✦ 2000 లీటర్ల బెల్లపు పానకం ధ్వంసం 70 లీటర్ల గుడుంబా స్వాధీనం
- ✦ 37 వాహనాలు సీజ్, ఏడుగురిపై కేసులు

కోటపల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త

నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా రామగుండం కమిషనరేట్ పరిధిలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌ను గురువారం ఉదయం దేవులవాడ గ్రామంలో నిర్వహించామని తెలిపారు. రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఆదేశాల మేరకు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ కార్యక్రమం చేపట్టారు. సుమారు 50 మంది పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటిని తనిఖీ మిగతా 2లో..



## ఈవిఎం గోదాం వద్ద పటిష్టమైన భద్రత చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

వచ్చే సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందేలా నీడనిచ్చే చెట్లు, అవసరమైన పూల మొక్కలను పెంచాలన్నారు. పిచ్చి మొక్కలను తొలగించి వాటి స్థానంలో నీడనిచ్చే చెట్లు, పండ్ల మొక్కలను పెంచాలన్నారు. బారి వర్షాల వల్ల గుంతలు పడ్డ చోట మొరం వేసి చదును చేయాలనీ సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తూ నివాసితుల వివరాలను సేకరించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచుతూ విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏసిపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలలో భద్రతా భావాన్ని పెంపొందించడం, నేరస్తుల కదలికలపై పర్యవేక్షణే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, అతి వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని వివరించారు. అనంతరం గుడుంబా ప్రభావిత ప్రాంతాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి, సుమారు 2000 లీటర్ల బెల్లపు పానకాన్ని ధ్వంసం చేశారు. అలాగే 70 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని, దాని తయారీ మరియు విక్రయాలకు పాల్పడుతున్న ఏడుగురిపై కేసులు నమోదు చేశారు. మహిళలు, చిన్నారులపై అసభ్య ప్రవర్తనకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా ఆపద కలిగితే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామాల భద్రత కోసం ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, రూరల్ సీఐ ఆర్. కృష్ణ, ఎస్సైలు సుబ్బారావు, రాజశేఖర్, జగదీశ్వర్ రెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భిక్షాటన చేసి సెక్యూరిటీ గార్డులు ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

ఆధ్వర్యంలో ఈ నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 220 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల కుటుంబాలను రోడ్డు పాలు చేయడం అంటే మందమర్రి పట్టణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడమేనని హెచ్చరించారు. కొత్త ఉద్యోగాలు కల్పించాలి కానీ, ఉన్న ఉద్యోగాలే ఊడిపోతుంటే పాలకులు మోనం పాటించడం దారుణం అని మండిపడ్డారు. ఈ 220 కుటుంబాల ఉపాధి కోల్పోవడం వల్ల పట్టణంలో ఉన్న చిన్న వ్యాపారులపై కూడా తీవ్రమైన ప్రభావం పడుతోందని తెలిపారు. ఓటు వేసి గెలిపించిన ప్రజలు, కార్మికులు ఇబ్బందులు పడుతుంటే పాలకులు స్పందించకపోవడం వారి నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోందని విమర్శించారు. గత 12 సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తున్న కార్మికులను ఒక్కసారిగా ఉపాధి లేకుండా చేయడం సింగరేణి యాజమాన్యం వైఫల్యమని ఆరోపించారు. ఇంతవరకు సమస్యపై స్పందించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సింగరేణి యాజమాన్యం స్పందించి కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకునేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ పోరాటాన్ని ప్రజా పోరాటంగా మలిచి మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులు వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

సహజ వాయువు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, అనుమతుల ప్రక్రియను సరళీకరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులకు సంబంధించిన అనుమతులను 24 గంటలలో మంజూరు చేసే విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, ఆలస్యం అయితే డీమ్డ్ పర్మిషన్‌గా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు సంబంధించిన రెంటల్/లీజ్ ఛార్జీలను తాత్కాలికంగా మాఫీ చేయడం జరిగిందని, పనుల వేగవంతానికి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలకు 24 గంటల పని సమయం, శబ్ద కాలుష్యం నిబంధనలను పాటించేలా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పిఎన్‌జి, ఎల్‌పిజి మధ్య సమన్వయాన్ని పౌరసరఫరాల శాఖ సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు నిరంతర ఇంధన సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు మండే.. ఈతకొలను నిండే..!

(మొదటిపేజీ తరువాయి)

స్కూళ్లకు పూర్తి స్థాయిలో వేసవి సెలవులు ప్రారంభం కాకపోయినా, ఒంటిపూట బడుల కారణంగా సాయంత్రం వేళ చిన్నారులు పెద్ద సంఖ్యలో ఈతకొలనులకు చేరుకుంటున్నారు. దీంతో సాయంత్రం సమయంలో ఈతకొలనులు మరింత రద్దీగా మారుతున్నాయి. ఈ పరిస్థితుల్లో శిక్షకులు ఓదెలు, సంతోష్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా స్విమ్మింగ్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రారంభ స్థాయి నుంచి ప్రావీణ్యం ఉన్నవారివరకు అన్ని వయసుల వారికి తగిన విధంగా శిక్షణ అందిస్తున్నారు. అనుభవజ్ఞులైన కోచ్‌ల పర్యవేక్షణలో చిన్నారులకు ఈత నేర్పుతూ భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు చిన్న వయస్సులోనే ఈత నేర్చుకోవాలని ఆసక్తి చూపుతూ శిక్షణ తరగతుల్లో చేర్పిస్తున్నారు. నగరంలో ప్రైవేట్ ఈతకొలనులు పరిమిత సంఖ్యలో ఉన్నప్పటికీ ప్రస్తుతం పూర్తిస్థాయిలో వినియోగంలో ఉన్నాయి. కొన్నిచోట్ల సభ్యత్వాల కోసం ముందస్తు బుకింగ్స్ కూడా కొనసాగుతున్నాయి. నిర్వహకులు నీటి నాణ్యత, పారిశుద్ధం, భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూవినియోగదారులకు మెరుగైన సదుపాయాలు అందిస్తున్నారు. రోజువారీగా నీటి శుభ్రత తనిఖీలు, ఫిల్టరింగ్ వ్యవస్థలు, భద్రతా సిబ్బంది నియామకం వంటి చర్యలు చేపడుతున్నారు. వైద్య నిపుణులు ఈతను సమగ్ర వ్యాయామంగా అభివర్ణిస్తున్నారు. ఈత వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు కండరాలు బలపడతాయి. శరీరంలోని అదనపు కొవ్వు తగ్గి బరువు నియంత్రణలో ఉంటుంది. అలాగే ఒత్తిడి, ఆందోళన తగ్గి మానసిక ప్రశాంతత కలుగుతుంది. ఊపిరితిత్తుల సామర్థం పెరిగి శ్వాస సంబంధిత ఆరోగ్యం మెరుగుపడుతుంది. మొత్తం శరీరానికి సమతుల్య వ్యాయామాన్ని అందించే ఉత్తమ మార్గంగా ఈతను నిపుణులు సూచిస్తున్నారు.

### తగు జాగ్రత్తలు తప్పనిసరి..

ఈత కొట్టేటప్పుడు జాగ్రత్తలు పాటించడం అత్యంత అవసరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు పెద్దల పర్యవేక్షణలోనే ఈతకొలనుల్లోకి దిగాలని సూచిస్తున్నారు. ఖాళీ కడుపుతో లేదా ఎక్కువగా ఆహారం తీసుకున్న వెంటనే ఈతకు దిగకూడదు. శుభ్రమైన మరియు సురక్షితమైన ఈతకొలనులను మాత్రమే ఎంచుకోవాలి. ఈతకు ముందు, తర్వాత స్నానం చేయడం, గాగుల్స్, క్యాప్ వంటి రక్షణ సామగ్రిని ఉపయోగించడం అవసరం. అనుభవం లేకుండా లోతైన నీటిలోకి వెళ్లకూడదని, అలసటగా అనిపిస్తే వెంటనే బయటకు రావాలని సూచిస్తున్నారు. అలాగే భద్రతా సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. మొత్తానికి మండుతున్న ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు ఈత కొలనులు నగరవాసులకు ప్రధాన ఆశ్రయంగా మారాయి. ఆరోగ్యం, వినోదం రెండింటినీ సమకూర్చే స్విమ్మింగ్ వేసవి కాలంలో ఉత్తమ ఎంపికగా నిలుస్తోంది. అయితే సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఈత కొట్టడం ద్వారా ఈ అనుభవాన్ని మరింత సురక్షితంగా, ఆనందదాయకంగా మార్చుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

### - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు, మూత్రశాలలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో ఏమైనా మరమ్మతులు ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, వేసవి అయినందున ఆరోగ్యం దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగల పట్టివేత

**హాజీపూర్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**



మార్చి 25వ తేదీన ముల్కల్లలో దొంగతనం చేసిన దొంగలను పట్టుకొని వారి నుంచి సొమ్మును రికవరీ చేసినట్లు హాజీపూర్ సీఐ గోపతి రవీందర్, ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు. సీఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం మార్చి 25న రాత్రి సమయంలో మంచిర్యాలకు చెందిన తోకల రమేష్ (32) వేంపల్లి గ్రామానికి చెందిన తౌటం అశోక్ (32) అనే ఇద్దరు దొంగలు ముల్కల్ల గ్రామంలోని దర్వాజ రాజయ్య ఇంట్లో 2000 రూపాయలు, 3 తులాల వెండి పట్ట గొలుసులు, 20 అమెరికన్ డాలర్ లను దొంగతనం చేశారు. బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దర్యాప్తు ప్రారంభించారు.ఆ దొంగలను ఈ రోజు దోనబండ బస్ స్టాప్ దగ్గరలో పట్టుకొని వారి వద్ద నుండి 2000 రూపాయలు, 3 తులాల వెండి పట్టా గొలుసులు, 20 అమెరికన్ డాలర్ లను రికవరీ చేసి వారిని రిమాండ్ నిమిత్తం కోర్ట్ కు పంపించారు.కేసు డిటెక్ట్ చేసి నేరస్తులను అరెస్ట్ చేయడం లో ప్రతిభ కనబరిచిన హాజీపూర్ శ్రీ. కిరణ్ కుమార్, కానిస్టేబుళ్లు చంద్రశేకర్, తిరుపతి లను మంచిర్యాల రూరల్ సీఐ గోపతి రవీందర్ అభినదించినారు.



## రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీలో గంగాధర జట్టు విజేత

**బెల్లంపల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి గ్రామంలోని శ్రీ భీమన్న మైదానంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ శ్రీ వేణుగోపాల్ మెమోరియల్ ఇన్విటేషనల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో కరీంనగర్ జిల్లా గంగాధర జట్టు విజేతగా నిలిచింది. నాలుగు రోజులపాటు ఉత్సాహంగా సాగిన ఈ పోటీలు గురువారం ముగిశాయి. ఫైనల్ మ్యాచ్‌లో గంగాధర జట్టు, మందమర్రి సింగరేణి ఫ్రెండ్స్ జట్టును ఉత్కంఠభరితంగా ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న గంగాధర జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 151 పరుగులు సాధించింది. తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన మందమర్రి సింగరేణి ఫ్రెండ్స్ జట్టు కూడా 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 151 పరుగులు చేసి మ్యాచ్‌ను సమం చేసింది. దీంతో విజేతను నిర్ణయించేందుకు సూపర్ ఓవర్ నిర్వహించారు. సూపర్ ఓవర్‌లో మందమర్రి జట్టు గంగాధరకు 9 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే గంగాధర జట్టు అద్భుత ప్రదర్శనతో కేవలం మూడు బంతుల్లోనే 12 పరుగులు చేసి విజేతగా నిలిచింది. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర రెడ్డి విజేత గంగాధర జట్టుకు కప్పు, మెడల్స్‌తో పాటు రూ.35,000 నగదు బహుమతిని అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన మందమర్రి సింగరేణి ఫ్రెండ్స్ జట్టుకు కప్పు, మెడల్స్‌తో పాటు రూ.25,000 నగదు బహుమతిని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జీఎం విజయ భాస్కర రెడ్డి మాట్లాడుతూ, క్రీడల్లో గెలుపోటములు సహజమని, గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి పోటీలు క్రీడాకారులకు మంచి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి ఎస్. తిరుపతి, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, డీజీఎం (సివిల్) మదీనా బాష, పర్సనల్ హెచ్‌ఓడి ఎస్‌వీ రాజేశ్వర్ రావు, ఎస్టేట్ అధికారి సాగర్, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి మరియు డబ్ల్యూ పిఎస్ అండ్ జిఏ గౌరవ కార్యదర్శి డి. ప్రశాంత్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ అన్వేష్, జనరల్ క్యాప్టెన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి కొరకు ఇరవై లక్షల రూపాయలు మంజూరు

**జన్నారం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

జన్నారం మండలంలోని అక్కపెల్లిగూడ పాఠశాల అభివృద్ధి నిమిత్తం ఇరవై లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రకటించారు. గురువారం ఆయన పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సౌకర్యాల గురించి హెచ్‌ఎం జాజాల శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అదనపు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ఇరవై లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, ఏఎంసీ చైర్మన్ లక్ష్మీనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్, అంకం కరుణ, పనస మోనిక, తరాల సుదీప, శ్రీలత,తేజ,ఎస్ఎంసి చైర్మన్ రమాదేవి ఉన్నారు.



రాంజి గోండుకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం




నివాళులు అర్పిస్తున్న నాయకులు

# ఘనంగా రాంజీ గోండు వర్ధంతి

**తిర్యాని, ఏప్రిల్ 9, ప్రభాతవార్త;**

తిర్యాని మండలంలోని చింతపల్లి గ్రామపంచాయతిలో బుధవారం రోజున రాంజీ గోండు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు కోట్నాక గణపతి మాట్లాడుతూ నిర్మాల్ జిల్లాలోని వేయి ఉరిల మరి చెట్టు ప్రదేశంలో రాంజీ గోండు కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. భారత స్వాతంత్ర ఆదివాసీ పోరాట యోధుడు ఉరి కొయ్యలను ముద్దాడిన సేచ్ఛ భూమి విముక్తి కోసం రాంజీ గోండు చేసిన పోరాటం మరువలేనిదన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాంజీ గోండు మనువడు మర్సుకోల గోపాల్, సంక్షేమ పరిషత్ జిల్లా నాయకుడు మడావి నర్సింగ్ రావు, స్థానిక సర్పంచ్ చిక్రం కృష్ణా రావు, మంగి రాయిసిడం వినోద్ కుమార్, ముల్కలమంద సర్పంచ్ కూడ్మేత హన్మంత్ రావు, మాజీ జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, ఆదివాసీ పర్ధాన్ సంఘం రాష్ట్ర నాయకుడు మాడవి శివ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కుర్సెంగ శోభన్, కొలాం సంఘం మండల అధ్యక్షులు ఆత్రం బొజ్జి రావు, ఎస్ఈఆర్పి మాడావి లచ్చు, కాంగ్రెస్,సిపిఐ పార్టీ మండల నాయకులు కూన సురేష్, కూడ్మేత రాము, తదితరులు పాల్గొన్నారు.

**ఆ సిఫాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

రాంజీ గోండు చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివాసీ ప్రథమ స్వతంత్ర సమరయోధుడు రాంజీ గోండ్ 166వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంజీ గోండ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ మాట్లాడుతూ 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన ఆదివాసీ యోధుడు రాంజీ గోండు అని, ఆయన నేటి తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ ప్రాంతానికి చెందిన వ్యక్తి అని గోండుల హక్కుల కోసం, పరాయి పాలన నుంచి విముక్తి కోసం తన ప్రాణాలను అర్పించారని కొనియాడారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ ఆయన సుమారు 1000 మంది గోండు సైనికులతో ఒక బలమైన విప్లవ దళాన్ని ఏర్పాటు చేసి బ్రిటీష్ వాళ్ళతో పోరాడి ఆదివాసీల గుండె ధైర్యంతో, మొండి పట్టుదలతో బ్రిటీష్ వారి కంటికి కునుకు లేకుండా చేశారని అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి జాదవ్ రాజేందర్ మాట్లాడుతూ 1860 ఏప్రిల్ 9న రాంజీ గోండ్, ఆయన అనుచరులను బ్రిటీష్ వారు నిర్మల్‌లోని ఒక పెద్ద మర్రిచెట్టుకు ఉరితీశారని గుర్తుచేశారు. దాదాపు వెయ్యి మంది గోండులను ఒకేసారి ఆ చెట్టుకు ఉరితీశారని చరిత్ర చెబుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గెడం టికానంద్, జిలా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్, కేవీపీస్ జిల్లా నాయకులు దుర్గం పవన్ కుమార్, సీఐటీయూ జిల్లా నాయకులు కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.




చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పితున్న భుజంగ్‌రావు

**ఉట్నూర్, ఏప్రిల్ 09, ప్రభాత వార్త:**

రాంజీ గోండ్ అడుగుజాడల్లో నడవాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఆత్రం భుజంగ్ రావు అన్నారు. గురువారం ఉట్నూర్ లోని రాంజీ గోండు చౌక్ వద్ద రాంజీ గోండ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వేచ్ఛా భారతం కోసం ఆదిలాబాద్ అడవుల్లో ఆంగ్లేయులను గడగడలాడించిన వీరుడు రాంజీ గోండ్ అన్ని అన్నారు . 1857 తిరుగుబాటు కాలంలో నిజాం అండతో విర్రవీగిన బ్రిటిష్ సేనలపై గెరిల్లా దాడులతో విరుచుకుపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమం లో కుంరం రాందాస్, కళావతి, సాయి, రామ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ గృహప్రవేశానికి ప్రజాప్రతినిధుల హాజరు

**ఖానాపూర్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

మండలంలోని చిన్న బెల్లల్ గ్రామ పంచాయతీలో పన్నాల లావణ్య ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగేల భూషణ్, ఎంపీడీవో సునీత, గ్రామ సర్పంచ్ బొంతల లక్ష్మీ భూమన్న, ఉపసర్పంచ్ అనూష శ్రీనివాస్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ గృహ పథకం ద్వారా పేదలకు సొంత ఇల్లు కలగడం ఆనందదాయకమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సత్యనారాయణ, ఈజీఎస్ ఏపీవో జయదేవ్, పంచాయతీ కార్యదర్శి గిరిధర్, హౌసింగ్ ఏఈ వంశి, కడెం మండల నాయకులు కంటాల రవి, చెన్ను మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూక్యా జాన్సన్ నాయక్‌ను సన్మానించిన కేటీఆర్

**ఖానాపూర్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**



ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ధైర్యంగా పోరాడి తన సత్తా చాటిన బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, జాన్సన్ నాయక్ చూపిన పోరాట పటిమ, పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం ప్రశంసనీయమని కొనియాడారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ఆయన కృషిని అభినందించారు. ఖానాపూర్ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి జాన్సన్ నాయక్ అందిస్తున్న సేవలను గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ వినతి

**నర్సాపూర్ (జి), ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

నర్సాపూర్ (జి) మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానికంగా కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు మద్దతు ధర లభించేలా ప్రభుత్వం తక్షణమే స్పందించి కేంద్రాన్ని ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తోటిశెట్టి సుధన్, నాయకులు దీక్షిత్ పటేల్, కుస్లి ఉప సర్పంచ్ రాజు, బర్కుంట రాములు, బర్కుంట చింటూ, చందు, పోశెట్టి, కుమ్మరి రమేష్, మురళి పాల్గొన్నారు.




## ఏఎస్ఐ నని నమ్మించి 50వేలు సైబర్ దోపిడి

**బెజ్జూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

బెజ్జూర్ మండలంలో గురువారం ఫోన్ పే ద్వారా మోసపోయిన సంఘటన చోటుచేసుకుంది.ఎల్కపల్లి గ్రామానికి చెందిన జాహీద్ అనే చికెన్ సెంటర్ నడిపే యువకుడిని తాను ఏఎస్ఐనని కాల్ చేసి అత్యవసరం ఉందని ఫోన్ పే ద్వారా 50వేలు పంపమని,తన వద్ద డబ్బులు ఉన్నాయని కానీ ఫోన్ పే లో లేనందున ఫోన్ పే పంపమని ఒక సైబర్ నెరగాడు నమ్మించాడు.తాను డబ్బులను నగదు రూపంలో ఇచ్చేస్తానని చెప్పడంతో నమ్మి అతను ఫోన్ ద్వారా చెప్పిన ఫోన్ పే నెంబర్ కు జాహీద్ డబ్బులు పంపించాడు.అనంతరం డబ్బుల కోసం అతనికి కాల్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో తాను మోసపోయానని గ్రహించి వెంటనే 1930 సైబర్ క్రైమ్ నంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

## బిఎల్ఓ మ్యాపింగ్‌పై అవగాహన

**బెజ్జూర్,ఏప్రిల్ 9,ప్రభాతవార్త**



బెజ్జూర్ మండలంలోని కొత్తగూడ అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం తహసిల్దార్ రామ్మోహన్రావు సందర్శించారు.ఈ సందర్భంగా మొబైల్ యాప్ ద్వారా బిఎల్ఓ మ్యాపింగ్,ఓటర్ అనుసంధానంపై అంగన్వాడి టీచర్కు అవగాహన కల్పించారు.రాబోయే జనగణన దృష్ట్యా ఇది తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.



## గ్రామ పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**దహెగాం, ఏప్రిల్ 09,ప్రభాతవార్త :**

మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ అన్నారు. గురువారం నాడు దహెగాం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని గ్రామపంచాయతీలలోని కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామంలోని పారిశుధ్య పనులు,ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక, గ్రామ పటం, నర్సరీ, కంపోస్ట్ ఎరువుల తయారు,ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్ కవర్ల నిషేధం, సమ్మర్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమాలు పకడ్బందిగా నిర్వహించాలని, గ్రామపంచాయతీలు రిజిస్టర్లు నిర్వహణ తప్పకుండ ఉండాలి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అయినం గ్రామపంచాయతీ కార్యాలయంను తనిఖీ చేసి రిజిస్టర్ల నిర్వహణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీనివాస్ అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనులను ప్రారంభిస్తున్న ఉప సర్పంచ్ హరి నాయక్ జాదవ్

## ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

**ఉట్నూర్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని లింగోజితండా గ్రామపంచాయతి ఉప సర్పంచ్ హరి నాయక్ జాదవ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ కూలీలను ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు లేకుంటే గ్రామపంచాయతి లో సంప్రదించి వెంటనే జాబ్ కార్డు తీసుకోని ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఫీల్డ్ అసిస్టెంట్ రాంరావ్, వార్డు సభ్యులు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.



బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న భరత్ చౌహాన్

## బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలి

**ఉట్నూర్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

మండలంలోని పులిమడుగు బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ లంబాడీ హక్కుల పోరాట సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు భరత్ చౌహాన్ డిమాండ్ చేశారు. ఆయన గురువారం స్థానిక నాయకులతో కలిసి బ్రిడ్జి పనులను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డుతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, గుత్తేదారుకు మొబిలైజేషన్ అడ్వాన్స్ బిల్లు ఇచ్చి పనులు పూర్తి చేయాలనీ కోరారు. అలాగే శ్యాంపూర్, సమీపంలో ఉన్న ఇరువైపులా రెండు బ్రిడ్జి లను కూడా నిర్మాణ పునులు చెపటాలన్నారు.

## వెదురు కళాకృతుల వర్క్ షాప్‌కు విద్యుత్తు సౌకర్యం కల్పిస్తాం

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

వెదురు కళాకృతుల కేంద్రానికి విద్యుత్తు సౌకర్యం కలిపించి అందులో తయారు చేసే వారికి ఉపాది కల్పించేల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హరిత అన్నారు. గురువారం ఆసిఫాబాద్ మండలంలోని సాలేగుడాలో సిఎస్ఆర్ నిదులతో ఆర్‌ఆర్డిఎ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వెదురుతో తయారు చేసే కళాకృతుల వర్క్‌షాప్ ను కలెక్టర్ హరిత సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్క్ షాప్ కు విద్యుత్తు సౌకర్యం కల్పించడంతో పాటు కళాకృతులను తయారు చేసి వారికి ఉపాది కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. వెదురు కలపను మన జిల్లాలోని ప్రభుత్వ భూములు, అటవీ భుములల్లో సాగుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా గతంలో వర్క్ షాప్ లో శిక్షణ పొందిన వారికి స్టైఫాండ్, కిట్స్, ట్రైనింగ్ సర్టిఫికెట్లు, ఇవ్వలేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా మెదర సంఘం ప్రధానకార్యదర్శి రాపాల శ్రీనివాస్, చేతి వృత్తుల కళాకారులు మహేందర్, నర్సయ్య, రాజేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## దుర్వాసనతో ఇబ్బందులు, తక్షణమే స్పందించిన మున్సిపల్ యంత్రాంగం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణం 4వ వార్డు పరిధిలోని సింగరేణి స్టోర్ ప్రాంతంలో నిన్న రాత్రి జరిగిన విషాద ఘటన స్థానిక ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. విద్యుత్ షాక్ కారణంగా ఒక ఆవు మరియు కొన్ని కుక్కలు అక్కడికక్కడే మృతి చెందగా, అవి కాలిపోవడంతో తీవ్ర దుర్వాసనతో పాటు పొగ మొత్తం బస్తీ అంతటా వ్యాపించింది. దీంతో స్థానిక నివాసితులు రాత్రంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రత్యేకించి చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొనగా, పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఆందోళనకు గురయ్యారు. సమస్య తీవ్రతను గుర్తించిన 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పంగ. భరత్, యువ నాయకుడు షేక్ యూనస్ వెంటనే స్పందించి మున్సిపల్ చైర్ పర్సన్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే మునిసిపల్ చైర్పర్సన్ అధికారులను అప్రమత్తం చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు గురువారం రోజు ఉదయం దావా రమేష్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం వెంటనే జేసీబీ యంత్రాన్ని ఏర్పాటు చేసి, మున్సిపల్ సిబ్బంది సహకారంతో మృతి చెందిన జంతువులను శాస్త్రీయ విధానంలో అక్కడికక్కడే ఖననం చేయించారు. ఈ చర్యలతో బస్తీ ప్రాంతంలో వ్యాపించిన దుర్వాసన తగ్గి, ప్రజలకు ఉపశమనం లభించింది. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా విద్యుత్ లైన్ల భద్రతపై కూడా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. సమస్య గురించి సమాచారం అందుకున్న వెంటనే స్పందించి వేగంగా పరిష్కారం చూపిన మున్సిపల్ చైర్ పర్సన్ కు స్థానిక ప్రజలు, నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించడం మున్సిపల్ యంత్రాంగం బాధ్యతగా భావించి పని చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

# బెల్లంపల్లి రైల్వే కార్మికుల సమస్యలపై గళమెత్తిన యూనియన్

### జీఎం, డీఆర్ఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా - సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజనల్ సెక్రటరీ రవీందర్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**

బెల్లంపల్లి ప్రాంతంలో రైల్వే కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజనల్ సెక్రటరీ పి.రవీందర్ తెలిపారు. గురువారం రోజు బెల్లంపల్లి లోని రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ తొలి బీఈసీ (బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ) సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రవీందర్ మాట్లాడుతూ, కార్మికుల సమస్యలు తెలుసుకోవడం, వాటిని ఉన్నతాధికారులకు చేరవేయడం యూనియన్ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి బ్రాంచ్ చైర్మన్ ఎస్.నాగరాజు, సెక్రటరీ జి.సాంబశివుడు తదితరులు కార్మికుల తరఫున పలు సమస్యలను డివిజనల్ సెక్రటరీ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా లోకో పైలట్‌లకు సరైన సౌకర్యాలు లేకపోవడం, వెయిటింగ్ హాల్ (క్రూ లాంజ్) లేకపోవడం వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వెంటనే ఆధునిక సౌకర్యాలతో కూడిన క్రూ లాంజ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇంజనీరింగ్ పీడబ్ల్యూఐ కార్యాలయాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మినీ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని కోరారు. లోకో పైలట్ లాబీలో ఉన్న ఆర్వో ప్లాంట్ పని చేయకుండా ఉండటం వల్ల కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దాన్ని




తక్షణమే మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి చేశారు. బెల్లంపల్లి రైల్వే క్వార్టర్స్ ప్రాంతంలో డ్రైనేజ్ సమస్యలు తీవ్రమై ఉన్నాయని, ముఖ్యంగా వెనుక భాగంలో కాలువలు లేకపోవడంతో మురుగు నీరు నిల్వై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. అదనంగా కాలనీలోని క్వార్టర్స్ పాతబడిపోయి నివాసయోగ్యం కాకుండా మారుతున్నాయని, పూర్తి స్థాయి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ బెల్లంపల్లి క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి పనులు చేపట్టాలని కూడా యూనియన్ నాయకులు సూచించారు. ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్యం కోసం క్రీడా వసతులు అవసరమని పేర్కొన్నారు. మంచిర్యాల ప్రాంతానికి చెందిన పాయింట్స్‌మెన్ ఎక్కువసేపు పనిచేయాల్సి వస్తోందని, వారికి ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మంచిర్యాలలో ఉన్న ఆర్వో ప్లాంట్‌ను వెంటనే ప్రారంభించాలనీ కోరారు. ఈ సమస్యలన్నింటినీ సమగ్రంగా పరిశీలించి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని రవీందర్ హామీ ఇచ్చారు. కార్మికుల సంక్షేమం కోసం యూనియన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు నవనీత్, బెల్లంపల్లి బ్రాంచ్ ట్రెజరర్ షాకింగ్ మీనా, ఇతర కార్యవర్గ సభ్యులు, వర్కింగ్ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం నిర్వహణ

**బెల్లంపల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**



మంచిర్యాల జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు ఆదర్శ్ వర్ధన్ రాజు ఆదేశాల మేరకు బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చిలుముల సాయి కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో రూ.2 కోట్ల వ్యయంతో నూతన పీజీ కళాశాల ఏర్పాటు చేయడంలో సహకరించిన బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ఎన్ఎస్‌యూఐ నాయకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లగురిజాల సర్పంచ్ రామన్న, ఎన్ఎస్‌యూఐ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి యూనిస్, యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బత్తుల రవి, తాళ్లగురిజాల ఉపసర్పంచ్ డాకూరి సురేష్, రంగ ప్రశాంత్, ఎన్ఎస్‌యూఐ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు హాజీబాబా, కన్నెపల్లి మండల అధ్యక్షుడు ప్రణయ్, నాయకులు ములుగు సురేందర్, హేమంత్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు ప్రధాన కూడళ్లలో స్థలం కేటాయించాలి

### - మంచిర్యాల మేయర్ ధర్ని మధుకర్‌కు బీసీ సమాజ్ వినతి

**నస్పూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహంతో పాటు బీసీ మహనీయుల విగ్రహాలను ప్రతిష్టించేందుకు ప్రధాన కూడళ్లలో స్థలం కేటాయించాలని బీసీ సమాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్‌కు గురువారం బీసీ సమాజ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. పట్టణ నడిబొడ్డున విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. భావితరాలకు మహనీయుల చరిత్ర తెలియాలంటే విగ్రహాల ప్రతిష్ట అవసరమని పేర్కొన్నారు. సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన జ్యోతిరావు పూలే ఆశయాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. గతంలో అనేకసార్లు అధికారులకు విన్నవించినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మేయర్ సానుకూలంగా స్పందించి విగ్రహాల ఏర్పాటుకు స్థలాలు మంజూరు చేయాలని కోరారు. జయంతి, వర్ధంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకునే వీలు కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్ణకంటి రవీందర్, మంచర్ల సదానందం, దుర్గం రాజేశం, ఎండి షఫీ, కలువల అంజన్న, అనంతుల మహేష్, రాజుగారి మహేష్, పల్లపు శీను, పొలిశెట్టి వినోద్ కుమార్, తాటిపాముల సమ్మన్న పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

ఈనెల 13 నుండి 18 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు అన్నారు. గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుండి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలు, పలు శాఖల అధికారులతో రహదారి భద్రత, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలో రహదారి భద్రత పై గ్రామ సభలు నిర్వహించి రహదారి భద్రత కమిటీని ఏర్పాటు చేయాలని, రహదారి ప్రమాదాల వలన జరిగే నష్టాలపై గ్రామ సభలలో చర్చించాలని తెలిపారు. ఈ నెల 14న డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజలు, వాహనదారులతో రహదారి భద్రత ప్రతిజ్ఞ నిర్వహించాలన్నారు. ప్రతి నెల జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశాలు నిర్వహించి ప్రమాదాలు నియంత్రించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా తమ గమ్యాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, పోలీస్, రవాణా, విద్య, వైద్యం, రహదారులు భవనాల శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రభుత్వం చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రణాళికా ప్రకారం పకడ్బందీగా చేపడతామని, ప్రతిరోజు జిల్లాలో నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## మహాలక్ష్మి ఆలయ ప్రారంభోత్సవానికి తరలిరావాలి

### - బోస్లే నారాయణరావు పటేల్

**భైంసా, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

కుంటాల మండలం విట్టాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మహాలక్ష్మి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలకు అందరూ భారీగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బోస్లే నారాయణరావు పటేల్ పిలుపునిచ్చారు. గురువారం భైంసాలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాను పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కుంటాల మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బెల్లంపల్లి రైల్వే సమస్యలపై జీఎంను కలిసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**

సికింద్రాబాద్ రైల్వే నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ను బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన పలు రైల్వే సమస్యలను ఎమ్మెల్యే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రైల్వే సదుపాయాల అభివృద్ధి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా రైల్వే సేవలను విస్తరించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అదేవిధంగా బెల్లంపల్లి ప్రాంతంలో స్టేషన్ల అభివృద్ధి, తాగునీరు, శౌచాలయాలు, వెయిటింగ్ హాల్స్ వంటి మౌలిక వసతుల మెరుగుదలపై కూడా ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు సమాచారం. ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని మరిన్ని రైళ్ల నిలిపే అవకాశాలపై కూడా చర్చించారు. ఎమ్మెల్యే ప్రస్తావించిన సమస్యలను జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సానుకూలంగా స్వీకరించి, సంబంధిత అధికారులతో సమగ్రంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రైల్వే సదుపాయాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. రైల్వే అభివృద్ధి ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి కూడా ఊతం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.



## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు

### - ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

వేసవి ఎండలు మండిపోతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు జన్నారం మండల కేంద్రము లోని అంబేద్కర్ విగ్రహం సమీపాన, బస్టాండ్ వద్ద రెండు చలివేంద్రాలను గురువారం నాడు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, పొనకల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజూ ప్రతినిత్యం జన్నారం మండల కేంద్రానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి వందల మంది ప్రజలు వస్తుంటారని అది దృష్టిలో ఉంచుకుని వారి దాహార్తిని తీర్చేందుకు రెండు చలివేంద్రాలను పొనకల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ ఏర్పాటు చేయడం చాలా అభినందించదగ్గ విషయమని , ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలు ఈ మినరల్ వాటర్ తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ,ఈ వో కె. రాహూల్, వార్డు సభ్యులు, పొనకల్ గ్రామ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## పాడి గేదెల పథకం దరఖాస్తు గడువు పొడిగింపు

**ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ద్వారా 202526 ఆర్థిక సవత్సరానికి అమలు చేస్తున్న పాడి గేదెల పంపిణీ పథకంకు దరఖాస్తుల గడువును ఈ నెల 16వ తేదీ వరకు పొడిగించిన్నట్లు ఏస్సి కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు సురేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవటానికి ఆధార్, రేషన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ పత్రం, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ తప్పని సారి ఉండాలన్నారు. ఆసక్తి గల షెడ్యూల్డు కులాలకు చెందిన అభ్యర్థులు ముందుగా ఆన్ లైన్ లో దరఖాస్తు పూర్తి చేసి అట్టి దరఖాస్తును సంబందిత గ్రామీణ ప్రాంతం ప్రజలు ఎంపీడీఓ కార్యాలయంలో, పట్టణ ప్రజలు మున్సిపాల్ కమిషనర్ కార్యాలయములో సమర్పించాలని కోరారు



పశువులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బందిని పరిశీలిస్తున్న సర్పంచ్ మాకునూరు వరలక్ష్మి

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

**సారంగాపూర్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

మండలంలోని ప్యారామూర్ గ్రామంలో పశువులకు గాలికుంటు తదితర వ్యాధులు రాకుండా నిరోధక టీకాలను వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాకునూరు వరలక్ష్మి మాట్లాడుతూ, పశువులు నోరులేని జీవులని, వాటి బాధను గుర్తించి సకాలంలో టీకాలు వేయించాలని కోరారు. పశువులకు ప్రాణాంతక వ్యాధులు సోకకముందే రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమాచారం అందిన వెంటనే స్పందించి గ్రామానికి వచ్చిన పశు వైద్యులు నందకుమార్‌కు ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామ్ రెడ్డి, పశు వైద్య సిబ్బంది సాగర్, భోజన్న, గణేష్ తో పాటు రైతులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాల నిరోధానికి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**నేరడిగొండ, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

మండలంలోని కుమారి గ్రామంలో జిల్లా కలెక్టర్, డీడబ్ల్యూఓ ఆదేశాల మేరకు గురువారం గ్రామీణ బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లక్ష్మన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ మంజుల, ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు నిఖిలేశ్వర్ రెడ్డి కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుమారి గ్రామం బాల్య వివాహ రహిత గ్రామంగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మున్ముందు కూడా గ్రామంలో బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ లేకుండా చూడాలని, బాలికల విద్య, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ రవికాంత్, ఉపసర్పంచ్‌రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుకర్ రెడ్డి, మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. ఎన్.టి. రమణ, మెడికల్ ఆఫీసర్, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు

### - జిల్లా వ్యవసాయ అధికారి బి వెంకటి

**సిర్పూర్ టి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

సిర్పూర్ మండలంలోని నవేగం గ్రామంలో గురువారం రోజున ఆయిల్ ఫామ్ సాగుపై జిల్లా వ్యవసాయ అధికారి బి వెంకటి రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక దిగుబడులు వస్తాయని రైతే రాజుగా మారతారనిఆయన అన్నారు.రైతులకు నాలుగు సంవత్సరాల పాటు ఎకరాకు 4200 నిర్వహణ పంట ఖర్చులకు ప్రభుత్వ సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గిరీషన్ ఏఈఓ విశాల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుకు ఇరువైపులా అక్రమ కట్టడాలు తొలగింపు

**ఉట్నూర్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ఉన్న ప్రభుత్వ స్థలాలు అక్రమించిన వారి నుంచి తిరిగి ప్రభుత్వ స్థలాలు రక్షించడానికి అక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటీవల ఉట్నూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగినప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంబరాల కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్ ఉట్నూర్ పట్టణాన్ని సుందరీకరణ చేయడానికి ప్రజలు సహకరించాలన్నారు. పాత బస్టాండ్ నుంచి రమణయ్య షాపు వరకు ఉన్న షాపుల యజమానులు పంచాయతీ మురికి కాలువలపై అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని, వాటిని ఎవరికి వారు తొలగింపు చేసుకోవాలని, లేనట్లయితే పంచాయతీ ఆధ్వర్యంలో తొలగించే కార్యక్రమం చేపడతామని ప్రకటించారు. పాత బస్టాండ్ నుంచి రమణయ్య షాపు వరకు గ్రామ పంచాయతీ పరిధిలో ఉండగా అక్కడి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకురోడ్లు భవనాల శాఖ స్థలాలు ఉన్నాయి. ఇప్పటికీ కొందరుషాపుల యజమానులు స్వయంగా తమ అక్రమణలు తొలగించుకోగా పంచాయతీ అధికారు ఆదేశాలను ఖాతరు చేయని వారి స్థలాల్లో ఉన్న అక్రమాలను తొలగిస్తున్నారు. పట్టణంలో రోడ్లు ఇరుకుగా ఉండడతో 108 అంబులెన్సు, ఇతర వాహనాలు తిరగడానికి ఇబ్బందిగా ఉందని ఉట్నూర్ పట్టణంలో అక్రమణలు తొలగిస్తున్న దృశ్యంని పంచాయతీ అధికారులు పేర్కొంటున్నారు. కొంతమంది వ్యాపారులు పంచాయతీ అధికారులు తొలగించడం సరైనదని కాదని అంటుండగా పట్టణ అభివృద్ధిలో భాగంగా సరైన నిర్ణయం తీసుకున్నారని మరికొందరు అంటున్నారు. గ్రామసర్పంచ్ జాదవ్ అనిత, కార్యదర్శి ఉప్పరి శంకర్ల ఆధ్వర్యంలో పోలీసుల కాపల మధ్య రెండు జేసీబీలు ఏర్పాటు చేసి పంచాయతీ సిబ్బందితో కలిసి అక్రమణలు తొలగిస్తున్నారు.



ఉట్నూర్ పట్టణంలో అక్రమణాలు తొలగిస్తున్న దృశ్యం



## సింగరేణిలో జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్లుగా ఎంపికైన కెమిస్టులకు సన్మానం

**జైపూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

ఇటీవల సింగరేణి నిర్వహించిన అంతర్గత పరీక్షలలో ఎస్టీపిపి నుంచి జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్లుగా ఎంపికైన ముగ్గురు కెమిస్టులు అజ్మీర మోహన్, సంఘం శివశంకర్, గాదె శ్రీనివాస్ లను ఎస్టీపిపి అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్టీపిపి జి.ఎం. నరసింహారావు హాజరై నరసింహారావు మాట్లాడుతూ కృషి, క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం ఉంటే మనం దేనినైనా సాధించగలమని అన్నారు. ఎస్టీపిపిలో కెమిస్ట్ లుగా పనిచేసే మోహన్, శివశంకర్, శ్రీనివాస్ ఇటీవల సింగరేణి నిర్వహించిన అంతర్గత పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్లుగా ఎంపికయ్యారనీ ఈ సందర్భంగా వారిని అభినందించారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించి, ఆఫీస్ ఆర్డర్లను అందజేశారు. ఉన్నత ఉద్యోగాలు సాధించిన వారిని అధికారులు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం (పిసిఎస్) అండ్ (ఓ అండ్ ఎం) ఎం. మదన్ మోహన్, ఏఐటియుసి పిట్ సెక్రెటరీ సిహెచ్. సత్యనారాయణ, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ డి పంతులా, డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు, డీజీఎం (ఆపరేషన్స్) సంతోష్ కుమార్, ఎస్ఈ (అనలైటికల్) సుబ్బారావు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



## విద్యుత్ కార్యాలయ భవనం నిర్మాణ పనులు ప్రారంభం

**చెన్నూరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని కొమ్మెర సబ్ స్టేషన్ ఆవరణలో రూ. 9 లక్షల నిధులతో కొమ్మెర సెక్షన్ విద్యుత్ కార్యాలయం నిర్మాణం కోసం ఈఏ కేశెట్టి శ్రీనివాస్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ట్రాన్స్కో సీఎండీ వరుణ్ రెడ్డి చొరవతో రూ. 9 లక్షల నిధులతో భవన నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. కొమ్మెర పరిధిలోని కొమ్మెర, ఆస్నాద్, రచ్చపల్లి, దుగ్నెపల్లి గ్రామాల సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్ వినియోగదారులకు నూతన కార్యాలయం ద్వారా మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శంకర్, కలగూర రాయమల్లు, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.



## లక్షెట్టిపేట సబ్ జైల్‌లో ప్రత్యేక వైద్య శిబిరం

### - ఖైదీలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం లక్షెట్టిపేట సబ్ జైల్‌లో మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అనిత ఆదేశాల మేరకు స్పెషలిస్ట్ వైద్య నిపుణుల చేత ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు వెంకట్రావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో కంటి పరీక్షలు, క్షయ వ్యాధి పరీక్షలతో పాటు షుగర్, బీపీ పరీక్షలు, చెస్ట్ ఎక్స్ రే, హెచ్ఐవి, హెపటైటిస్ బి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఖైదీలకు ఆరోగ్య విద్య, వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు మానవ జీవన శైలితో వచ్చే మార్పుల వలన కలిగే వ్యాధుల వలన, వ్యక్తిత్వ వికాసం పై ఖైదీలకు అవగాహన కల్పించారు .ఈ వైద్య శిబిరంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ సుధాకర్ నాయక్, వైద్యులు డాక్టర్ విద్య, డాక్టర్ వినోద్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ శంకర్, డెమో బుక్క వెంకటేశ్వర్లు, సీహెచ్ ఓ నాందేవ్, లింగారెడ్డి, హెచ్ఓలు లక్ష్మణ్ స్వామి, దేవేందర్, ఐసీటీసీ కౌన్సిలర్ ఆంజనేయులు, టీబీ సూపర్ వైజర్ సురేష్, హెల్త్ సూపర్ వైజర్ శోభ, ల్యాబ్ టెక్నీషియన్ అజీజ్ ఖాన్, హెల్త్ అసిస్టెంట్లు గఫూర్, ఇసాక్ అహ్మద్, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ గైర్హాజరు.. సర్పంచ్ అసంతృప్తి

**పెంచికల్ పేట్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త :**



పెంచికల్ పేట్ మండలం ధర్గోపల్లి గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో టీచర్ గైరహాజరు కావడంపై సర్పంచ్ బొట్టుపల్లి కృష్ణవేణి అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం ఉదయం 11.గంటలకు అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సమయంలో టీచర్ అందుబాటులో లేకపోగా, కేవలం ఇద్దరు పిల్లలు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. టీచర్ వ్యక్తిగత పనుల నిమిత్తం ఇంట్లో ఉన్నట్లు సమాచారం. ఇదే విధంగా ముందు హెచ్చరించినప్పటికీ నిర్లక్ష్యం కొనసాగుతుందని పేర్కొన్న సర్పంచ్, మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృత్తమైతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునేలా చూస్తామని హెచ్చరించారు.

## కారుణ్య నియామకం క్రింద పలువురికి నియామక పత్రాలు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

కారుణ్య నియామకం క్రింద 8 మందికి నియామక పత్రాలు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియామక పత్రాలు పొందిన వారు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నియామాక పత్రాలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ కె.హరిత

## బూత్ లెవెల్ సమావేశం

**వేమనపల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ అధ్యక్షతన నీల్వాయి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశం గురువారం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి గాలి మధు, డీసీసీ కార్యదర్శి చెన్న సూర్యనారాయణ, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఆర్. సంతోష్ కుమార్ తో కలిసి వచ్చిన డీసీసీ కార్యదర్శి మండల ఇంచార్జి పురాణం కౌశిక్ ఇట్టి సమావేశ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఓట్ చోర్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిమానుల ఓట్లను బీజేపీ ప్రభుత్వం తొలగిస్తుందని ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదమని అందుకే అట్టి ఓట్ చోర్ ను నియంత్రించాలని అన్నారు. అందులో భాగంగానే ఈ రోజు బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ, సర్పంచులు ఉప్పలపు సాయి కృష్ణ, ఆవులమారి పున్నం, కొట్రంగి శ్రీనివాస్, మడే శ్రీనివాస్, దుర్గం భాగ్య తిరుపతి, ఆలం లక్ష్మణ్, మల్కల్ల శ్రీలత సత్యనారాయణ, కొండి మానస శ్రీకాంత్, కుర్రు వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ ఒడిల రాజన్న, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

# ప్రతిభను గుర్తించి.. అవార్డులు అందించి..

**ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**



విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించడానికి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ జడ్పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు. ఈ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ధర్మపురి వెంకటేశ్వర్లు విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు పలు నైపుణ్యములో రాణిస్తున్న ఉత్తములు, రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటినవారిని ఎప్పటికప్పుడు గుర్తించి స్టార్ అవార్డులతో పాటు ప్రత్యేక బహుమతులను అందజేస్తున్నారు. దీనిలో భాగంగా విద్యా సంవత్సరం తుది దశకు చేరుకున్న నేపథ్యంలో గురువారం 6 నుంచి 9 తరగతుల్లో వివిధ అంశాల్లో టాపర్లుగా గుర్తించిన 24 మంది విద్యార్థులకు స్టార్ బ్యాడ్జీలు, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు వి.ఉమాబాల మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు చేపట్టిన స్టార్ అవార్డుల కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెరిగి అనుకూల మార్పు వస్తోందన్నారు. ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయుల సహకారంతో 2025-26వ సంవత్సరంలో ఈ పురస్కారాల ప్రధాన కార్యక్రమాన్ని నిరంతరం అమలుపరుస్తూ వచ్చారని, తొమ్మిది రకాల అంశాల్లో విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి స్టార్ ఆఫ్ ద మంత్ పేరుతో ప్రత్యేకంగా రూపొందించిన బ్యాడ్జీలను, బహుమతులను వెంకటేశ్వర్లు తన సొంత ఖర్చులతో అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



స్త్రీలకు అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ కరిపే రవళి విలాస్, వైద్య సిబ్బంది

## జాం గ్రామంలో తల్లుల సంరక్షణ దినోత్సవం

**సారంగాపూర్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

మండలంలోని జాం గ్రామంలో గురువారం తల్లుల సంరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్థానిక సబ్ సెంటర్ వద్ద గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రత్యేక మెడికల్ క్యాంప్‌ను సర్పంచ్ కరిపే రవళి విలాస్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గర్భిణీలు, తల్లులు తీసుకోవలసిన పోషకాహారం, శిశువుల ఆరోగ్య సంరక్షణపై వైద్యులు అవగాహన కల్పించారు. తల్లులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని, ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్లు, వైద్య సిబ్బంది, గ్రామంలోని గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**సారంగాపూర్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలో రైతులు రబీ పంటగా మొక్కజొన్నను సాగు చేశారని, ప్రస్తుతం పంట కోతకు వచ్చి మార్కెట్‌కు చేరుతోందని తెలిపారు. అయితే ప్రభుత్వం ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో, రైతులు గత్యంతరం లేక దళారీలకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు 2,400 రూపాయలు ఉండగా, దళారీలు కేవలం 1,600 రూపాయలకే కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకుంటూ రైతులు భారీగా నష్టపోతున్నారని తెలిపారు. వర్షాకాలంలో ఇప్పటికే రైతులు తీవ్రంగా నష్టపోయారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మద్దతు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ దేవి శంకర్, నాయకులు లక్ష్మినారాయణ గౌడ్, సతీష్ గౌడ్, వంగ చంద్రశేఖర్ రెడ్డి, గన్ను పోతారెడ్డి, ఇప్ప మధుకర్ రెడ్డి, వంగ మోహన్ రెడ్డి, మోతేవారే లక్ష్మణ్, భోజన్న, బిక్కు, దత్తురామ్, ధనుంజయ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ప్రారంభం

**ఉట్నూర్, ఏప్రిల్ 09, ప్రభాత వార్త:**

మండలంలోని గంగన్నపేట్‌లో గురువారం కొత్తపల్లి వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. వేసవి లో ఎండ తీవ్రతకు ప్రజలు ఇబ్బందిలు పడకుండా, స్వచ్ఛందంగా చలి వేంద్రాలు ఏర్పాటు చేసి వేసవిలో ప్రజలకు సేవ చేయడం సమాజంలో హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపకులు కొత్తపల్లి మహేందర్, కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి చంద్రయ్య, ఆర్టీఏ మెంబర్ దూట రాజేశ్వర్, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి: ఎమ్మెల్యే రామారావు పటేల్

**భైంసా, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

మహాభియాన్ 2026 కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రశిక్షణ తరగతులు గురువారం భైంసా పట్టణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ హాజరై ప్రసంగించారు. సంస్థ పట్ల నిబద్ధత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, ప్రజలతో నిరంతరం సాన్నిహిత్యంగా ఉండాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడమే ఈ శిక్షణ తరగతుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్ రాజకీయ, సామాజిక సవాళ్లను ఎదుర్కొనేలా కార్యకర్తలను తీర్చిదిద్ది, సమర్థవంతమైన నాయకత్వాన్ని రూపొందించేందుకు ఈ కార్యక్రమం ఒక వేదికగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలు, అంత్యోదయ సూత్రం ప్రకారం సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరేలా పార్టీ కార్యకర్తలు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రశిక్షణ కార్యక్రమంలో వక్తలుగా బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, రవి పాండే, నగర్ నారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యాతాళం చిన్నారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గాలి రవి, నల్లా రమేష్, తాడేవార్ సాయినాథ్, పట్టణ అధ్యక్షుడు రావుల రాము, దేగాం సర్పంచ్ సిరం సుష్మ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాంబ్లె సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



## లోడ్పల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

**పెంచికల్ పేట్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

పెంచికల్ పేట్ మండలం లోడ్పల్లి గ్రామంలో పంచాయతీ ప్రతినిధుల సహకారంతో ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. గ్రామ భద్రతను బాలోపేతం చేసి నేరాల నియంత్రణ లక్ష్యంగా ముఖ్య కూడళ్లు, రహదారుల వద్ద కెమెరాలు అమర్చినట్లు ఎస్సై తెలిపారు.





డ్రైనేజీ పూడికతీత పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ బొడ్డు స్పందన గంగన్న

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**ఖానాపూర్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామ సర్పంచ్ బొడ్డు స్పందన గంగన్న పేర్కొన్నారు. గురువారం గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో డ్రైనేజీలలో పూడిక తొలగింపు పనులను చేపట్టారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, డ్రైనేజీలలో చెత్త వేయడం వల్ల మురుగునీరు నిలిచి రోగాల బారిన పడే ప్రమాదం ఉందని, గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శాంత, ఎఫ్ఏ కమలాకర్, వార్డు సభ్యులు ఉదయ్, దేశాయి, నిల, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామ పరిపాలన, జనాభా లెక్కలపై అవగాహన

**బెజ్జూర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

బెజ్జూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం గ్రామపాలన విది విధానాలు, జనాభా లెక్కలపై ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ హరి ప్రసాద్ గ్రామపంచాయతీలలో రికార్డుల నిర్వహణ, శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్ దీపాలు, బోర్ మెటీరియల్, సమావేశాల నిర్వహణ, క్యాష్బుక్ నిర్వహణపై గ్రామపంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. జనాభా లెక్కల దృష్ట్యా అందరు కార్యదర్శులు హెచ్ఎల్బిసి తయారు చేసి ఇవ్వాలని తహసిల్దార్ రామ్మోహన్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

